రిపోర్టర్లు కావలెను

ప్రకాశం జిల్లాలో 'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో పనిచేసేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు సంప్రదించగలరు

9908862557

జాతీయ **వార్త**

తెలుగు దిన పత్రిక

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com







బుధవారం | 15-4-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 646 పేజీలు: 2 వెల: రూ.7


# అంబేద్కర్ ఆశయాలు.. కొనసాగిద్దాం



- ఏఎంసీ చైర్మన్ పదవిని ఎస్సీలకు కేటాయించిన ఘనత మాది
- కందుకూరులో అంబేద్కర్ భవన్ నిర్మిస్తాం
- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
- అంబేద్కర్ విగ్రహానికి నివాళి

**కందుకూరు, ఏప్రిల్ 14 (జాతీయ వార్త):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని కందుకూరులోని టీడీపీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి, పట్టణంలో అంబేద్కర్ విగ్రహానికి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలు నిత్యం స్మరించుకోవాల్సిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. స్వలాభం చూసుకోకుండా, అణగారిన వర్గాల అభ్యున్నతికి తన జీవితాంతం కష్టపడ్డారని అన్నారు. చిన్నప్పుడు పాఠశాలలో అంటరానితనానికి గురైన తరువాత పట్టుదలతో... అందరికీ సమాన హక్కులు కల్పించాలన్న లక్ష్యంతో భారత రాజ్యాంగానికి రూపకర్తగా మారారని ఎమ్మెల్యే తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంబేద్కర్ పేరుతో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాయని నాగేశ్వరరావు చెప్పారు. ప్రతి గ్రామంలో, ప్రతి కాలనీలో ఏర్పాటైన నిలువెత్తు విగ్రహాలు... అంబేద్కర్ గొప్పతనానికి సాక్షాలుగా నిలుస్తున్నాయని అన్నారు. అంబేద్కర్ ఆశయాలు కొనసాగించేలా, ఆయన చూపిన బాటలోనే తన ప్రయాణం సాగుతుందని ఎమ్మెల్యే ఇంటూరి స్పష్టం చేశారు. కందుకూరు పట్టణంలో త్వరలో అంబేద్కర్ భవన్ నిర్మించి అందుబాటులోకి తెస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కందుకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని ఎస్సీలకు కేటాయించిన సంగతిని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. దళిత బహుజనులకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వర రావు, రూరల్ అధ్యక్షుడు బూస్సారెడ్డి కృష్ణారెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అధికార ప్రతినిధి చదలవాడ కొండయ్య, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పూరిమిట్ల మాల్యాద్రి, నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు రెబ్బవరపు మాల్యాద్రి, ఎస్సీ నేతలు రాయపాటి శ్రీను, గోచిపాతల మోషే, మట్టిగుంట శ్రీను, మెండా లెనిన్, చనుమాల శ్రీధర్, పాలేటి కోటేశ్వరరావు, బద్దిపూడి శిఖామణి, మణికే మాల్యాద్రి, సుదర్శి శ్యామ్, కోటపూరి శ్రీను, యల్లంటి మాల్యాద్రి, పులి నాగరాజు, చింతల సింగయ్య, జడ రవీంద్ర, బెంజిమన్, లింగాబత్తిన మాల్యాద్రి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధు, రాష్ట్ర ముస్లిం మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి షేక్ రఫీ, నెల్లూరు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ రూబీ, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ సలాం, టిడిపి నేతలు నార్నె రోశయ్య, ముచ్చు శ్రీను, ముచ్చు వేణు, అల్లం వెంకటేశ్వర్లు, కూనం నరేంద్ర, నియోజవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు కల్లూరి శైలజ, కంసాని మయూరి, అశ్విని సుధారాణి తదితరులు పాల్గొన్నారు.








# కోవూరులో సూర్యఘర్‌కు శ్రీకారం

- ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
- నియోజకవర్గంలో 225 కోట్లు ఖర్చు చేస్తాం
- మొదటి విడతలో 2,619 ఇళ్లకు సౌరవెలుగులు
- అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపు

**కందుకూరు, ఏప్రిల్ 14 (జాతీయ వార్త):** నిరుపేద ఎస్సీ ఎస్టీ ఇళ్లల్లో సౌర వెలుగులు తీసుకొచ్చే ప్రధానమంత్రి సూర్యఘర్ పథకాన్ని కందుకూరు మండలంలోని కోవూరు ఎస్సీ కాలనీలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మంగళవారం లాంఛనంగా ప్రారంభించారు. పథకం కింద గ్రామంలో 30 ఇళ్లను ఎంపిక చేయగా, 7 ఇళ్లలో ఎమ్మెల్యే స్విచ్ ఆన్ చేసి పథకానికి శ్రీకారం చుట్టారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా, ముందుగా ఎస్సీ కాలనీలో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ... సూర్యఘర్ పథకం ద్వారా ఒక్కొక్క ఇంటికి 1.20 లక్షలు ఖర్చు చేస్తున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెరిసగం ఖర్చును భరిస్తున్నాయని తెలిపారు. ఇందులో లబ్ధిదారుడు ఒక్క పైసా కూడా చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. పాతికేళ్ల వరకు ప్రభుత్వమే వాటి నిర్వహణ బాధ్యత చూస్తుందన్నారు. ఒక్కొక్క ఇంట్లో 2 కిలోవాట్ల కెపాసిటీతో సోలార్ ప్యానల్స్, బ్యాటరీలు ఏర్పాటు చేస్తారని, ఏడాదిలోపు సోలార్ సిస్టం అందుబాటులోకి వస్తుందన్నారు. సొంత భవనం ఉండి, నెలకు 200 లోపు యూనిట్లు విద్యుత్ వాడేవారు ఈ పథకానికి అర్హులని ఎమ్మెల్యే నాగేశ్వరరావు చెప్పారు. కందుకూరు నియోజకవర్గంలో మొత్తం 18,830 మంది లబ్ధిదారులను అర్హులుగా ఎంపిక చేసి, 225 కోట్ల రూపాయలతో పథకాన్ని అమలు చేయబోతున్నట్లు ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. మొదటి విడతగా 2,619 ఇళ్లకు సౌర వెలుగులు వస్తాయన్నారు. కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో 513, రూరల్ పరిధిలో 697, వలేటివారిపాలెం మండలంలో 517, లింగసముద్రం మండలంలో 237, గుడ్లూరు మండలంలో 297, ఉలవపాడు మండలంలో 414 మంది లబ్ధిదారులు ఎంపికయ్యారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం అభివృద్ధి పైనే కాకుండా, సంక్షేమ కార్యక్రమాలపై ఎక్కువగా దృష్టి పెట్టిందని ఎమ్మెల్యే నాగేశ్వరరావు తెలిపారు. సూర్య ఘర్ పథకాన్ని ఎస్సీ ఎస్టీలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అధికారులు, నాయకులు ఈ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డిఈ వీరయ్య, ఏడీఈలు రాఘవేంద్రరావు, విజయ్ బాబు, యుగంధర్, ఏఈలు శ్రీనివాసులు, నరసింహం, మధుబాబు, ఫిరోజ్, మండల టిడిపి అధ్యక్షుడు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు చుంచు హరిబాబు, మండల మాజీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నాదెళ్ల వెంకటరమణయ్య, నాదెళ్ల మాధవరావు, మహేంద్ర, తోపూరి రామారావు, రవి, పల్నాటి హనుమంతరావు, నల్లపు మధు, శివయ్య, అక్కయ్య, మాధవ, నాగినేని శివరాం, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు అల్లం వెంకటేశ్వర్లు, చల్లా నాగేశ్వరరావు, గోచిపాతల మోషే, గంగవరపు బ్రహ్మయ్య, రామచంద్రారెడ్డి, చిరంజీవి రెడ్డి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక



# ప్రకాశం

## కస్తూరిబాలో ఫుడ్ పాయిజన్

**గుడ్లూరు, ఏప్రిల్ 14 (జాతీయ వార్త):** మొగల్లూరు కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ఫుడ్ పాయిజన్ కావడంతో తొమ్మిది మంది బాలికలు అస్వస్థతకు గురయ్యారు. విద్యాలయంలో ఆదివారం సాయంత్రం పేరెంట్స్ మీట్ జరిగింది. ఈ సందర్భంగా పలువురు తల్లిదండ్రులు తమ పిల్లలకు నూడిల్స్, ఫ్రైడ్ రైస్ తెచ్చి ఇచ్చి వెళ్లారు. 9వ తరగతి చదువుతున్న ఆషా, హరిప్రియ, పూర్ణిమ, శ్యామల, చరిష్మా, దీప్తి, అమూల్య, వైశాలిలు రాత్రి అన్నం తినేటప్పుడు నూడిల్స్ కూడా తిన్నారు. తిరిగి సోమవారం మధ్యాహ్నం పప్పుతో భోజనం చేశారు. మధ్యాహ్నం ఒక్కసారిగా ఆ 9 మంది బాలికలు వాంతులు, విరోచనాలు చేసుకున్నారు. దీంతో విద్యాలయంలోనే ఉన్న బోధనా సిబ్బంది, ఏఎన్ఎం బాలికలకు టాబ్లెట్లు ఇచ్చి ప్రథమ చికిత్స చేశారు. అయితే మంగళవారం తెల్లవారుజాము నుంచి మరల వాంతులు, విరోచనాలు కావడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆందోళన చెందిన బోధన సిబ్బంది తొమ్మిది మంది బాలికలను 108 లో గుడ్లూరు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వైద్యశాలలో ఉన్న వైద్య సిబ్బంది సకాలంలో స్పందించి అత్యవసర వైద్య చికిత్స తో పాటు నీరసంగా ఉన్న బాలికలకు సెలైన్లు కూడా కట్టారు. దీంతో బాలికలు కోలుకున్నారు. సమాచారం అందుకున్న బాలికల తల్లిదండ్రులు వైద్యశాల వద్దకు చేరుకొని తమ పిల్లలను తీసుకొని వెళ్లారు. అయితే బాలికలు ఫుడ్ పాయిజన్‌తో అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా విద్యాలయ ప్రత్యేక అధికారిని వారిని పరామర్శించకపోవడం దారుణమని తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు.

## ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేసిన వ్యక్తిపై కేసు

**కందుకూరు, ఏప్రిల్ 14 (జాతీయ వార్త):** కందుకూరు పట్టణానికి చెందిన మాదాల నరసింగరావు అనే వ్యక్తి గత కొంతకాలంగా శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుపై సోషల్ మీడియాలో అసత్య, నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నాడు. తద్వారా నియోజకవర్గంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నట్లుగా, నియోజకవర్గంలో అలజడులు సృష్టించి వర్గవిబేధాలు కలిగించడానికి ప్రయత్నిస్తున్నట్లుగా కార్యకర్తలు కందుకూరు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు ఇచ్చారు. ఈ మేరకు పట్టణ ఎస్ఐ పులి శివ నాగరాజు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సోషల్ మీడియాలో నిరాధారమైన ఆరోపణలు చేస్తూ తద్వారా పరువు నష్టం కలిగే విధంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించే వారిపై చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గుండ్లపల్లి శ్రీనివాసులకు పరామర్శ




**గుడ్లూరు, ఏప్రిల్ 14 (జాతీయ వార్త):** ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకొని తేట్టు గ్రామంలో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వైస్సార్సీపీ నాయకుడు గుండ్లపల్లి శ్రీనివాసులను మంగళవారం మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు ఆరోగ్య యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## తాగునీటి సమస్య లేకుండా చూడండి



**వలేటివారిపాలెం, ఏప్రిల్ 14(జాతీయ వార్త):** మండలంలో గల అంక భూపాలపురం సచివాలయంలో పంచాయతీ సెక్రెటరీ సాయి మోహన్ కృష్ణ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ స్పెషలాఫీసర్ హాజరై ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని సచివాలయ సిబ్బందికి సూచించారు విద్యుత్ స్తంభాల కొరత ఉందని గ్రామస్థులు ఆయన దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే సమస్యను పరిష్కరించాలని జేఎల్ఎంను ప్రత్యేకాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ పెగడ శ్రీనివాసులు, యువనాయకులు పెగడ మోహన్ కుమార్, భక్తమంతల మాల్యాద్రి, పంది లక్ష్మీనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ పెగడ బుజ్జి , సిరిగిరి కొండారెడ్డి, మంగి సురేష్, మంగిలాజర్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అంబేద్కర్.. ఆదర్శప్రాయుడు



**వలేటివారిపాలెం, ఏప్రిల్ 14 (జాతీయ వార్త):** మండలంలో తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ మధు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీటీ మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రపంచానికి ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రామయ్య, నారాయణ వీఆర్ఏ కామినేని బ్రహ్మయ్య, సిబ్బంది పాల్గొన్నారు

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తాం

### ✻ మాజీ ఎమ్మెల్యే దివి శివరాం

**కందుకూరు, ఏప్రిల్ 14 (జాతీయ వార్త):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కందుకూరు పట్టణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి కందుకూరు మాజీ శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం పూలమాల వేసి నివాళులు అర్పించారు. . ఈ సందర్భంగా శివరాం మాట్లాడుతూ భారతదేశంలోని బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని యువతకు పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలతో స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీలోని పేద, బడుగు బలహీనవర్గాల అభ్యున్నతి కోసం సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టి వారి జీవితాలలో వెలుగులు నింపారన్నారు. ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఐటీ శాఖ మరియు మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ బాబు నాయకత్వంలో రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ సంస్థలు స్థాపించి వారి జీవనోపాధిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ కష్టపడి పనిచేస్తున్నారని శివరాం కొనియాడారు. శివరాం వెంట లింగసముద్రం మండలం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు వేముల గోపాలరావు, నెల్లూరు




పార్లమెంటు తెలుగుదేశం పార్టీ మాజీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే, అనంతసాగరం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బైరపనేని కోటయ్య, తెలుగుదేశం పార్టీ కార్యకర్తల శిక్షణ తరగతుల మాజీ కో-ఆర్డినేటర్ కాకర్ల మల్లికార్జున రావు, నియోజకవర్గం తెలుగురైతు కమిటీ మీడియా కో - ఆర్డినేటర్ దివి శ్రీధర్ బాబు, నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దువ్వూరి రమేష్ చంద్ర, కందుకూరు మండలం తెలుగుదేశం పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి కలవకూరి మణికుమార్ తదితరులున్నారు.

## అంబేద్కర్‌కు వైసీపీ నేతల నివాళి




**కందుకూరు, ఏప్రిల్ 14 (జాతీయ వార్త):** మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 135వ జయంతిని స్థానిక వైయస్సార్‌సీపీ కార్యాలయంలో మంగళవారం వైయస్ఆర్ సీపీ నాయకులు నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారతదేశాన్ని లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామిక రాజ్యంగా తీర్చిదిద్దేందుకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనుసరించిన కార్యచరణ మహోన్నతమైనదని కొనియాడారు. కుల, మత, ప్రాంతీయ భేదాలు లేకుండా ప్రజలందరూ ఒక్కటేననే భావంతో భారత రాజ్యాంగాన్ని దేశానికి అందించారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్య లౌకిక రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ప్రజల మధ్య కుల, మత విభేదాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. మహోన్నత మానవతావాది అంబేద్కర్ స్ఫూర్తితో విభేదాలు లేకుండా ప్రజలందరూ అంబేద్కర్ స్ఫూర్తిని స్వీకరించి ఐక్యంగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ రఫీ, జిల్లా సెక్రెటరీ తోకల కొండయ్య, రాష్ట్ర బూత్ జాయింట్ సెక్రెటరీ గణేశం గంగిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముప్పవరపు కిషోర్,జిల్లా ఇంటలెక్చువల్ అధ్యక్షులు రావులకొల్లు బ్రహ్మానందం,రాష్ట్ర ఇంటలెక్చువల్ విభాగం సెక్రెటరీ కాకర్ల రాజగోపాల్, రాష్ట్ర కల్చరల్ విభాగం అధికార ప్రతినిధి వల్లూరి కోటేశ్వరరావు, నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఉచ్చులూరి రవీంద్ర, పల్నాటి చెన్నయ్య, నియోజకవర్గ వికలాంగుల విభాగ అధ్యక్షులు బద్దిపూడి ప్రభాకర్ రావు,చక్కా సింగయ్య,జిల్లా సెక్రెటరీ చీమల రాజా,కరేటి సుబ్బారావు,షేక్ సుల్తాన్, జిల్లా బీసీ సెల్ నెంబర్ చింతలపూడి సురేష్, నియోజకవర్గ డాక్టర్స్ విభాగ అధ్యక్షులు చింతలపూడి సుధాకర్,జంగిలి సుబ్బారావు,షేక్ రహీం, పట్టణ ఉపాధ్యక్షులు తల్లపనేని గోపి, యడ్ల మాధవరెడ్డి, కొచ్చర్ల మాల్యాద్రి, పేయ్యాల వెంకట రమణయ్య, శ్రీరామ కుమారస్వామి,షేక్ మస్తాన్ వలి,గడ్డం శివరామయ్య,జిల్లా సోషల్ మీడియా ఉపాధ్యక్షులు దొడ్డం రెడ్డి మదన్మోహన్ రెడ్డి,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తుళ్లూరి ఆదిలక్ష్మి,నియోజకవర్గ అంగన్వాడి విభాగం అధ్యక్షులు దేవరకొండ ఆదిలక్ష్మి, తన్నీరు ధరణి, లక్ష్మి, ఆదామ్ బీబీ, బుచ్చిరెడ్డి మణి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

## కందుకూరులో రక్తదాన శిబిరం



**కందుకూరు, ఏప్రిల్ 14 (జాతీయ వార్త):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మంగళవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కందుకూరు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 71 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ నిర్వాహకులు బొజ్జ చంద్రమోహన్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరములుగా ప్రతి అంబేద్కర్ జయంతి రోజున రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని ఆ క్రమంలోనే నేడు రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సరైన సమయానికి రక్తం అందక ఎంతోమంది తలసీమియా బాదిత చిన్నారులు, రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారు ఇబ్బందులు పడుతున్నారని వారి యొక్క అవసరాలు తీర్చడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కందుకూరు రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ చెన్నా వెంకట రామాంజనేయులు శిబిరం ఏర్పాటు చేసిన బొజ్జ చంద్రమోహన్‌ని అభినందించారు.

## మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి



**కందుకూరు, ఏప్రిల్ 14 (జాతీయ వార్త):** భారతరత్న, భారత రాజ్యాంగ రూపశిల్పి, రిజర్వు బ్యాంకు స్థాపనకు ఆద్యుడు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను కందుకూరు పురపాలక సంఘ కార్యాలయంలో మంగళవారం కమిష నర్ కె.అనూష, కార్యాలయ సిబ్బందితో కలిసి నిర్వహించారు. అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పిం చారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి



**లింగసముద్రం, ఏప్రిల్ 14 (జాతీయ వార్త):** లింగసముద్రంలోని అంబేద్కర్ నగర్లో కార్యక్రమాన్ని భారీగా నిర్వహించారు. పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీవో కట్ట శ్రీనివాసులు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బాలకోటయ్య, కోఆప్షన్ సభ్యులు షేక్ షఫీ, మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు, పాల్గొన్నారు. అంబేద్కర్ నగర్ నుండి సాయంత్రం భారీ ర్యాలీ చేశారు.స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై రాంబాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ఎస్ఐ రాంబాబు.. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**గుడ్లూరు, ఏప్రిల్ 14 (జాతీయ వార్త):** దళిత, బహుజన వర్గాల ఆశాజ్యోతి, న్యాయ కోవిదులు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మండలంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పులి రమేష్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు, సహకార సొసైటీ చైర్మన్ దామా వెంకటేశ్వర్లు, ఉన్నం వెంకటేశ్వర్లు, యండమూరి సుధాకర్, సన్ని శెట్టి గిరిబాబు, మేకపోతుల రాఘవులు, కార్యాలయ ఉద్యోగులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుడ్లూరు లోని అంబేద్కర్ విగ్రహానికి గంగోలి మాల్యాద్రి, రమేష్, కుటుంబరావుల ఆధ్వర్యంలో పూల మాలలు వేసి నివాళులర్పించారు. కొత్తపేట, దార కాని పాడు, పూరేటిపల్లి, శాంతినగర్, చేవూరు తదితర గ్రామాలలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

## వామపక్షాల ఆధ్వర్యంలో అంబేద్కర్‌కు నివాళి



**ఉలవపాడు, ఏప్రిల్ 14 (జాతీయ వార్త):** దళితులు, అణగారిన వర్గాల శ్రేయస్సు కోసం, దేశ అభివృద్ధి కోసం జీవితాన్ని అంకితం చేసి పోరాడిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి జీవీబీ కుమార్ పేర్కొన్నారు. బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా మంగళవారం ఉలవపాడు లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి సిపిఎం ఉలవపాడు ప్రాంతీయ కమిటీ కార్యదర్శిజీ వీబీ కుమార్, సిఐటియు కార్యకర్తలు కే. తిరుపతమ్మ,కే.కోటేశ్వరమ్మ,జె. ప్రవీణ,డి.తిరుపతమ్మ తదితరులు జోహార్లు అర్పించారు.

## మహనీయుడికి ఘన నివాళి

**ఉలవపాడు, ఏప్రిల్14 (జాతీయ వార్త):** ఉలవపాడు తహశీల్దార్ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ ఏవి రవిశంకర్.. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్.. ప్రపంచానికే ఆదర్శం

**వలేటివారిపాలెం, ఏప్రిల్ 14 (జాతీయ వార్త):** మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ పెగడ శ్రీనివాసులు, వలేటివారిపాలెం సొసైటీ అధ్యక్షులు గుత్తా మహేశ్వరరావు, వలేటి నరసింహం, చుండి అక్కయ్య, పెగడమోహన్, సాధు చెన్నకేశవులు, డేగ మాలకొండయ్య, కూడలి భాస్కరరావు, మంగి సురేష్ , తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546